క్లుప్తంగా

మల్లేశ్వరస్వామికి పూజలు చేసిన ఎమ్మెల్యే



పాలతలలో మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : పాలతల శైవ క్షేత్రంలో శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానంలోని మల్లేశ్వరస్వామి, పార్వతిదేవి అమ్మవార్లకు శనివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మల్లేశ్వరస్వామికి వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి, పూజలు చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అంతా మంచి జరిగి భారీ మెజార్టీతో గెలుపొందాలని ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాలతల ఛైర్మన్ నాగమల్లారెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నేడు ఆదిశంకరాచార్యుల జయంతి

కడప కల్చరల్ : జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని ఆదివారం స్థానిక ఆకులవీధి శ్రీ రాజరాజేశ్వరీ ఆలయప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ బిట్రా పట్టాభిరామయ్య భగవద్గీత సత్సంగం అధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం పుష్పార్చన, సాయంత్రం 7.00 నుంచి ప్రముఖ ఆధ్యాత్మికవేత్తల ఉపన్యాసాలు ఉంటాయన్నారు. వైఎస్సార్ జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షులు పసుపులేటి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. అనంతరం ఆదిశంకరాచార్యుల వేషధారణ పోటీలో పాల్గొన్న చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పండి



మాట్లాడుతున్న బీహెచ్ ఇలియాస్

కడప కార్పొరేషన్ : గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు మీ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులకు ఫోన్ చేసి మీ మీ నియోజకవర్గంలో ఉన్న పార్లమెంట్, శాసనసభ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని సూచించాలని గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, గల్ఫ్ టీం కోరింది. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సమస్యలపై ఎటువంటి హామీ ఇవ్వక పోయినా మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితే గల్ఫ్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. తమ పార్టీ 2014 నుంచి 2019 వరకు అధికారంలో లేకపోయినా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మా సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో కువైట్ కో కన్వీనర్ షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గజ్జల నరసారెడ్డి, షేక్ అన్సర్ బాషా, బాబు భాయ్, షేక్ గయాజ్, షరీఫ్, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



విలేకరులతో మాట్లాడుతున్న దూదేకుల సంఘం నాయకులు

కడప కార్పొరేషన్ : దూదేకుల సామాజిక వర్గాల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని దూదేకుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. 45 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలు తిరిగి చివరిగా కడప నగరం అలంఖాన్‌పల్లెలో వారు తమ యాత్రను ముగించారు. శనివారం ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లల టీసీలలో హిందూ దూదేకుల కాకుండా ముస్లిం దూదేకులుగా పరిగణించాలని సర్కులర్ ఇచ్చిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్రలో బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు, 56 మందికి చైర్మన్, 672 మందికి రాష్ట్ర డైరెక్టర్ పదవులను ఇచ్చి అధికారం పంచిన సామాజిక విప్లవకారుడన్నారు. దూదేకులకు రెండు రాష్ట్ర చైర్మన్లు, రెండు మునిసిపల్ చైర్మన్లు ఒక మేయర్ పదవిని అందించడమే కాకుండా అనేకమందికి రాష్ట్ర, జిల్లా స్థాయి డైరెక్టర్ లను చేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. మనమందరం వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాల్సిన బాధ్యత మనపైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూ ల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పెద్దన్న, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుబాన్, మత గురువు మహ్మద్ అబ్దుల్లా, అబూ బాకర్, సికిందర్, ఉస్సేన్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



పులివెందుల రాజీవ్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంపీ సతీమణి వైఎస్ సమతారెడ్డి



పులివెందుల రాజారెడ్డి కాలనీలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ సోదరి శ్వేతారెడ్డి

పులివెందుల రూరల్ : ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపాలనకు పట్టం కట్టాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి, సోదరి శ్వేతారెడ్డి, బావమరిది గండ్లూరి వీరశివారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పార్నపల్లి రోడ్డులో ఉన్న రాజీవ్ కాలనీ, రాజారెడ్డి కాలనీలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, మహిళలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. రెండోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు బ్యాలెట్ నమూనాలో 1వ నెంబర్‌పై ఓటు వేయాలని అవగాహన కల్పించారు. కొన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్ని కుతంత్రాలు పన్నినా జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని అపడం ఎవరితరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్‌లై డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డి, కౌన్సిలర్ భార్గవి, వైఎస్సార్సీపీ నాయకులు కుళ్లాయప్ప, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్నను, అవినాష్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తనయుడు వైఎస్ రాహుల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని మారెళ్లమడక, హరిజనవాడల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటివద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీ శాంతమ్మ, మాజీ సర్పంచ్‌లు పార్థసారథిరెడ్డి, మహేశ్వరరెడ్డి, నేతలు ఓబుళరెడ్డి, ఓబుళసుబ్బారెడ్డి, ప్రతాప్, ఇంద్ర, రామసుబ్బయ్య, నాగభూషణరెడ్డి, యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

సింహాద్రిపురం : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ముస్లిం యువకులు పేర్కొన్నారు. శనివారం వారు మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం మైనార్టీల ఇళ్లకు వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగుశాతం రిజర్వేషన్‌కు మద్దతు తెలుపుతున్నారని, మైనార్టీ సోదరులు, సోదరీమణులు 13వ తేదీన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్లా బిలాల్, ముబారక్, ముల్లా మహబూబ్ బాషా, గౌస్‌పీర్, నుమెర్, ఇర్ఫాన్, రయస్, అష్రాఫ్, సాజిద్, ముల్లా ముబారక్, అయాస్, ఇమ్రాన్, తహిర్, హమీద్, సోహైల్, తదితరులు పాల్గొన్నారు.



మారెళ్లమడకలో ప్రచారం చేస్తున్న వైఎస్ రాహుల్ రెడ్డి



సింహాద్రిపురం: ప్రచారం చేస్తున్న ముస్లిం యువకులు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

కమలాపురం: కమలాపురం నియోజకవర్గంలో 251 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, ఈ పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లతో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు ఆర్ఓ గణేష్ కుమార్ తెలిపారు. మిగిలిన కేంద్రాల్లో వీడియో గ్రఫీ జరుగుతుందన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల సామాగ్రి 12వ తేదీన సిబ్బందికి పంపిణీ చేస్తామన్నారు. 13న జరిగే ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్ఓ వివరించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఓటర్లకు మందు, బహుమతులు, నగదు పంపిణీ చేస్తే తమకు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని వివరించారు. ఎన్నికల ప్రచారానికి సమయం ముగిసిందని, ఇకపై ప్రచారం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎక్కడేగాని పార్టీల జెండాలు, ప్రచార పత్రాలు కనిపించ వద్దన్నారు. నియోజకవర్గంలోని 27 రూట్లలో 251 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆర్ఓ అన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

కమలాపురం : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని నియోజకవర్గ నోడల్ ఆఫీస ర్, డీఎస్పీ ఎస్. సుధా కర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యాత్మక కేంద్రాలపై గట్టి నిఘా పెట్టామని, ఇప్పటికే గ్రామాల్లో స్పెషల్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించామన్నారు. ఘర్షణలకు దిగుతారనే వారిని గుర్తించి బైండోవర్లు చేశామన్నారు.

ఓటర్లకు సేవ చేయాలనుకోవడం శుభపరిణామం



బ్యానర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల : రేపు (సోమవారం) జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ ఓటర్లకు ఎలక్ట్రీషియన్ రాము సేవలందించాలనుకోవడం శుభపరిణామమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఎలక్ట్రీషియన్ రాము సోమవారం పట్టణంలో జరిగే ఎన్నికల సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, ఇతరులు పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటే 9959463268 నంబర్‌లో సంప్రదిస్తే మీ ఇంటి వద్దకే వచ్చి ఆటోల ద్వారా పోలింగ్ బూత్‌ల వద్దకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఓటు వేసిన అనంతరం మళ్లీ ఇంటి వద్ద దిగబెడతామని రాము తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలవాలని ఓటర్లకు ఇబ్బంది లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాము అందిస్తున్న సేవల పట్ల వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్‌సప్‌లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, రాజశేఖర్‌లు హర్షం వ్యక్తం చేసి ఎలక్ట్రీషియన్ రాము ఏర్పాటు చేసిన బ్యానర్లను ఆవిష్కరించారు.

మంచి చేసే నాయకునికే ఓటు వేయండి



మాట్లాడుతున్న గంగల వీరాంజనేయులు

పులివెందుల టౌన్ : ప్రజలకు మంచి చేసే నాయకునికే ఓటు వేయాలని రాష్ట్ర రాయల్ కాపునాడు అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ద వీరయ్య, గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజలు పేర్కొన్నారు. శనివారం పులివెందులలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గృహవసతి, కాపునేస్తం, విద్యాదీవెన, వసతి దీవెన తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. అలాగే కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల కోసం కాపు నేస్తం పథకం తెచ్చి 45 సంవత్సరాలు నిండిన మహిళలకు సంవత్సరానికి రూ.15వేల చొప్పున నాలుగేళ్లలో రూ.60వేలు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపులపై చూపిస్తున్న శ్రద్ధ చూసి విశ్వసిస్తున్నామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దేవస్థానం బోర్డు మెంబర్ బత్తెన శేఖర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ కౌశల్

వేముల : ప్రజలకు పోలీసుశాఖ అండగా ఉంటుందని, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పేర్కొన్నారు. మండలంలోని నల్లచెరువుపల్లి గ్రామానికి శనివారం సాయంత్రం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసినా, భయపెట్టినా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ సీఐ గోవిందరెడ్డి, వేముల ఎస్సై ధనుంజయుడు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

హామీలను అటకెక్కించడం బాబుకు అలవాటే



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎస్సీ సతీష్ కుమార్ రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న కడప ఎంపి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి

శాసన మండలి డిప్యూటి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి

వేంపల్లె : ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలకు ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పించడం, ఆపై వాటిని అటకెక్కించడం చంద్రబాబుకు అలవాటే అని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈసందర్భంగా సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో వందలాది హామీలు గుప్పించినా.. ఇప్పుడు సూపర్ సిక్స్ ఇచ్చినా బాబు మాటలు ప్రజలు నమ్మేపరిస్థితి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి ముఖ్యమంత్రి జగనన్న ప్రజల్లో నమ్మకం విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచారని చెప్పారు.చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో పాటు రైతులను, మహిళలను మోసం చేశాడని చెప్పారు.రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీని ఎదుర్కొనే దమ్ము లేక టీడీపీ, జనసేన, బీజేపీలతో జత కట్టి గుంపులుగా వస్తున్నారని తెలిపారు. ఎంతమంది గుంపులుగా వచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి,ఎంపీపీ లక్ష్మీ గాయత్రి,సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆదరించండి.. ఆశీర్వదించండి



చెన్నూరు : ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించారని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి , ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శనివారం వారు చెన్నూరులో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ఏ ఏ సంక్షేమ పథకాలు వర్తించాయో, వాటి వల్ల ఆ ఇంటికి ఎంత లబ్ది చేకూరిందో వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అల్లి ఆవుల నవనీశ్వర్ రెడ్డి, శ్రీరామ్మూర్తి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సీతారాం, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడపలో 'క్విక్ రెస్పాన్స్ టీమ్స్'

కడప అర్బన్ : డీఎస్పీ ఎం.డి షరీఫ్ శనివారం రాత్రి 'క్విక్ రెస్పాన్స్ టీం'లను ప్రారంభించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే క్షణాల్లో చేరుకుని అసాంఘిక శక్తులను కట్టడి చేసేలా ప్రత్యేక టీంలను రంగంలోకి దించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కడప నగరంలో 144 సెక్షన్ అమలులో వున్నందున ఎవరూ అనవసరంగా గుంపులుగా తిరగవద్దని హెచ్చరించారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించామన్నారు.

అరటి అ'ధర'హో..



అరటి కాయలను ప్యాకింగ్ చేస్తున్న కూలీలు



ఏపుగా పెరిగిన అరటి గెల

టన్ను రూ..11 వేలు

పులివెందుల రూరల్ : మార్కెట్లో అరటి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గత ఏడాది మొదటి వారంలో టన్ను ధర రూ.16 వేల నుంచి 8 వేలు ఉండేది.ఓ దశలో వ్యాపారాలు కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో జిల్లా అరటి రైతులు ఆందోళనకు గురయ్యారు. తాజాగా టన్ను పెట్టి రూ11 వేల నుంచి 12 వేలు ఉంది. రెండో మూడో పంటను టన్ను రూ.8 వేలు, నుంచి ఆరు వేలకు కొనుగోలు చేస్తుండటంతో రైతులు ఊరట చెందుతున్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల హెక్టార్లలో దిగుబడి ఇచ్చే పంటలు సాగులో ఉన్నాయి. పులివెందుల నియోజకవర్గంలో అరటి న్యాణ్యత బాగుండడంతో రవాణాలో ఆలస్యమైనా కాయలు దెబ్బ తినే అవకాశం లేక పోవడంతో వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వ్యాపారులు కొనుగోలు చేసిన పంటను వాహనాల్లో ముంబయికి, అక్కడి నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మరికొందరు వ్యాపారులు శ్రీనగర్‌తో పాటు తమిళనాడు కర్ణాటక , మహారాష్ట్రలకు ఎగుమతి చేస్తున్నారు.ఎకరాకు 18 నుంచి 24 టన్నుల వరకు దిగుబడులు చేతికందుతాయి.ఊత కర్రలు, బిందు సేద్యం, పరికరాలకు రూ.150 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుత ధరల ప్రకారం 23 టన్నులకు ప్రస్తుత ధరతో రూ11 వేలు చొప్పున రూ.2.53 లక్షల ఆదాయం వస్తుంది.పెట్టుబడులు రూ.1.50లక్షలు ఖర్చు చేసినా రూ. లక్ష మిగులుతుందని రైతులు చెబుతున్నారు. ఈవిషయంపై సంబందిత అధికారి రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాత్రమే అరటి దిగుబడులున్నాయని, ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. రైతులు రోజు వారీ మార్కెట్ ధరలు విచారించి విక్రయిస్తే మంచి లాభాలొస్తాయన్నారు.